# జేఎన్‌టీయూహెచ్ విశ్వవిద్యాలయానికి అధికారిక గీతం

బాలానగర్:
'జనగణమన భారతం - జేఎన్‌టీయూ హైదరా బాద్
జననీ జయ కేతనం - జేఎన్‌టీయూ హైదరాబాద్
జయహే తెలంగాణం - జేఎన్‌టీయూ హైద రాబాద్
జ్ఞానపు నవ చేతనం – జేఎన్‌టీయూ హైదరాబాద్
ఈ పాట ఇప్పుడు జేఎన్‌టీయూలోని చాలా మంది విద్యార్థులు, ఆచార్యులు, ఉద్యోగుల సెల్‌ఫోన్స్‌లో కాలర్ టోన్‌గా మారింది.

## యూనివర్సిటీ వీసీ ఆలోచనతో..

ఒక దేశం, ఒక రాష్ట్ర యొక్క చరిత్రను, సంస్కృతిని, అవి సాధించిన విజయాలను తెలుసుకోవాలంటే వాటి వాటి అధికారిక జాతీయ, రాష్ట్ర గీతాల ద్వారా తెలుస్తుంది. 60 సంవత్సరాల చరిత్ర కలిగిన జేఎన్‌టీయూ దేశంలోనే మొట్టమొదటి సాంకేతిక విశ్వవిద్యాలయానికి ఒక అధికారిక గీతం ఉంటే బాగుంటుందని జేఎన్‌టీయూహెచ్ వీసీ టి. కిషన్ కుమార్ రెడ్డి ఆలోచనలకు వర్సిటీ పూర్వ విద్యార్థి, ఫ్యాకల్టీ డాక్టర్ రాజేష్ ఖన్నా ఈ గీతాన్ని రచించారు. జేఎన్‌టీయూ వర్సిటీ సాధించిన ఎన్నో విజయాలు,




**రాజేష్ ఖన్నాను అభినందిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

మైలురాళ్లు చక్కటి పదాలతో అన్ని వర్గాలను మెప్పించే విధంగా పాత, కొత్త తరాలను ఆకట్టుకునే విధంగా పాటను రాశారని పలువురు అభినందించారు.

## అభినందించిన డిప్యూటీ సీఎం

జేఎన్‌టీయూ వజ్రోత్సవ వేడుకల సందర్భంగా జేఎన్‌టీయూహెచ్ అధికారిక గీతాన్ని రిలీజ్ చేశారు. పాటను పూర్తిగా ఆలకించిన మల్లు భట్టి విక్రమార్క గేయ రచయిత రాజేష్ ఖన్నాను అభినందించారు. ఆ వెంటనే ఎందరో సెల్‌ఫోన్‌లో ఇది కాలర్ టోన్‌గా మారింది.